సమాజ ప్రగతికి విద్యార్థులే చోదక శక్తి

PDSU రాష్ట్ర కౌన్సిల్‌లో అంబటి నాగయ్య

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్27: శనివారం పట్టణంలోని ఉర్దూగర్ ఫక్షన్ హాలు (కా..జార్జి, జెసిఎస్ నగర్) నందు జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడి ఎస్ యు) తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ సాంబ అధ్యక్షతవహించగా తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య ప్రారంభ ఉపన్యాసం చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపు దిద్దుకుంటుంది అని నాటి మహనీయులు పేర్కొంటే నేటి మన పాలకులు మత గ్రంథాల్లోనే ఉందని చెబుతూ భారే వాట్సాప్ యూనివర్సిటీ నుంచి అనేక అసత్యాలను సృష్టిస్తూ విద్యార్థులను మతోన్మాదులుగా తయారు చేస్తున్నారని చదువుల్లో సారం లేకుండా చేస్తూ ప్రశ్నించే తత్వాన్ని, పోరాటపటమని నీరుగారుస్తున్నారు. సమాజ బాధ్యతనుండి విద్యను పక్కకు నెట్టేస్తున్నారు. సమాజ ప్రగతిని మూడత్వంలోకి నడిపిస్తూన్నారు. ఇలాంటి క్రమంలో ఎన్నో పోరాటాలను నిర్వహించిన విద్యార్థులు సమాజ చోదక శక్తిగా ఉన్న విద్యార్థులు విద్య వ్యతిరేక విధానాలను తిప్పికొట్టలని వారు పిలుపునిచ్చారు.

పిడిఎస్‌యు జాతీయ కన్వీనర్ ఎం రామకృష్ణ మాట్లాడుతూలి పాలకులు విద్యను వ్యాపార సరుకుగా చూస్తున్నారని విద్యారంగాన్ని మొత్తం కూడా నిర్వీర్యం చేసే దిశగా నేటి పాలకవర్గాలు ఉన్నాయి దేశంలో దేశ ప్రగతి అశాస్త్రియ వైపు నడిపించేందుకు నేటి పాలకులు విద్యారంగాన్ని మొత్తాన్ని కూడా కుప్పకూల్చే పరిస్థితిని తీసుకొస్తున్నారు. అందరికీ ఉచిత విద్య నాణ్యమైన విద్య అందించడం పాలకుల కనీస బాధ్యతగా ఉండాలని 1966 లోనే వచ్చిన ప్రొఫెసర్ కొఠారి కమిషన్ సిఫారసులను పాలకవర్గాలు పక్కన పెట్టాయి. విద్యను గాట్స్ ఒప్పందంలో చేర్చడం వలన విద్య లాభాల పంటలా మారింది. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి అణగారిన వర్గాల విద్యార్థులకు విద్యను అందకుండా చేస్తున్నారు నూతన జాతీయ విద్యా విధానం 2020 తీసుకువచ్చి భారతీయ విద్యా రంగంలో లౌకిక, ప్రజాస్వామ్య, సోషలిస్టు భావాలను తొలగించి విద్యారంగాన్ని పూర్తిగా కాషాయకరణ చేసే కుట్రలు జరుగుతున్నాయి. ఈ దేశ సంపద సృష్టిలో ప్రధానమైన శ్రామిక వర్గాలకు ఆదివాసీలకు మూలవాసులకు దోపిడి పీడన వివక్షతకు గురవుతున్న వర్గాలకు విద్యను అందకుండా చేయడం ద్వారా మనువాద భావజాలంతో కూడిన దేశంగా తయారు చేయడం వీరి లక్ష్యంగా ఉంది. మనువాద ఆలోచన విధానాలను విద్యార్థులు ప్రశ్నించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వాటికి వ్యతిరేకంగా పోరాడాల్సిన ప్రధాన బాధ్యత కూడా విద్యార్థులగా మన పై ఉంది. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటుంది. గత పదిళ్ళా కాలంలో కేసీఆర్ ప్రభుత్వం విద్యారంగాన్ని కోలుకోలేని విధంగా విధ్వంసం చేసింది. విశ్వవిద్యాలయాలకు విసి లను నియమించకుండా యూనివర్సిటీ మనుగడను ప్రశ్నార్థకం చేసింది. టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయకుండా 30% మాత్రమే ఉన్న అధ్యాపకుల చేత నేడు యూనివర్సిటీలో బోధన జరుగుతుంది. ఇంకా ప్రాథమిక పాఠశాలలకు కనీసం మౌలిక వసతులు కల్పించకుండా విద్యార్థులు లేరన్న సాకుతో 5000 ఒక పైగా పాఠశాలను మూసి చేశారు ఇప్పుడు కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో వాగ్దానాలు హామీలు చేసింది. విద్యారంగాన్ని కి పెద్దపీట వేస్తానని ప్రకటించి రాష్ట్ర బడ్జెట్లో 20% నిధులు కేటాయించాల్సిన చోట 7.8% శాతం మాత్రమే కేటాయించింది అంతేకాదు గాడితప్పిన విద్యారంగాన్ని సరిచేయడానికి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యరంగాన్ని గాడిలో పెట్టాల్సిన అవసరం ఉంది కానీ అవేం పట్టకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుంది అందుకే ఉద్యమలను మరిత ఉధృతం చేయవలసిన అవసరం ఉంది అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు అరెళ్ళి క్రిష్ణ, ఏ ఐ కె ఎమ్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్, పిడి ఎస్ యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నున్న అప్పారావు, రాష్ట్ర కోశాధికారి వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సతీష్, రమేష్ ప్రసంగించారు.

జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్‌సి శ్రీ కే.బసవయ్యకి సన్మానం

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్) సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్‌సి ఛాంబర్ నందు ఎస్‌సి & ఎస్‌టి అసోసియేషన్ ఆధ్వర్యం లో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్‌సి కే.బసవయ్య ఈ నెల 30 వ తేదీన పదవీవిరమణ చేయుచున్న సందర్భమున ఎస్‌టి లైసన్ ఆఫీసర్ వి.కృష్ణయ్య ఎస్‌సి లైసన్ ఆఫీసర్ జి.మాలకొండయ్య పుష్పగుచ్చమ్, శాలువా తో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కే.బసవయ్య ప్రమోషన్స్ ఆర్‌ఓఆర్ విషయం లో ఎస్‌సి & ఎస్‌టి అసోసియేషన్ కు పర్సనల్ డిపార్ట్మెంట్ కు చేసిన సేవలను కొనియాడరు. ఈ కార్యక్రమంలో ఎస్‌టి లైసన్ ఆఫీసర్ వి.కృష్ణయ్య ఎస్‌సి లైసన్ ఆఫీసర్ జి.మాలకొండయ్య, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, డిజిఎం(పర్సనల్) అజయ్ కుమార్, పులి మోహన్ , డిజిఎం(పర్సనల్) ఎస్.వేంకటేశ్వర రావు, డివై.పిఎం లు బి.సుశీల్, సీనియర్ పిఓ లు జికే.కిరణ్ కుమార్, టి.శ్రీనివాస రావు ఇతరులు పాల్గొన్నారు.

ఆర్కేపి ఓసి లో మే డే వాల్ పోస్టర్ల విడుదల

రామకృష్ణాపూర్ ఏప్రిల్ 27 (వాయిస్ టుడే) మేడే స్పూర్తితో దేశంలోని నియంతృత్వ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకోవాలని ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ అన్నారు. శనివారం ఆర్కేపి ఓసి లో 138 మే డే వాల్ పోస్టర్ విడుదల చేసి విజయవంతం చేయవలసిందిగా కార్మికులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే బిజెపి ప్రభుత్వాన్ని ఓడించడమే ప్రధానమని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ఇవ్వడం ద్వారా బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని లేకపోతే రానున్న రోజుల్లో ఎలాంటి ప్రభుత్వ రంగ సంస్థ లేక రాజ్యాంగాన్ని లేకుండా చేసి ప్రజలను కట్టు బానిసలుగా చేసే రోజులు వస్తాయని అన్నారు. కావున కార్మిక వర్గం మేలుకొని మన హక్కులు కాపాడుకోవాలని ఐక్యమత్యంతో మే డే విజయవంతం చేసి ప్రభుత్వానికి గట్టి సందేశాన్ని ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఇప్పకాయల లింగయ్య, రాజేశ్వరరావు, మైనింగ్ స్టాప్ ఇంచార్జ్ బాల్ రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

రాయికల్:ఎప్రిల్ 27(వాయిస్ టుడే) రాయికల్ మండల సీనియర్ జర్నలిస్ట్, జాయింట్ యాక్షన్ కమిటీ న్యాయ నిర్ధారణ కమిటీ సభ్యులు నాగమల్ల శ్రీకర్ తల్లి మృతి చెందగా వారి స్వగ్రామం లో అంతిమ యాత్ర పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట మాజీ సర్పంచ్ స్వప్న వెంకటేశ్వర రెడ్డి,ఎంపీటీసీ దొంతి నాగరాజు,మండల కో ఆప్షన్ సభ్యులు ముకీద్ నాయకులు ఎలిగెటి అనిల్,అచ్యుత్ రావు,గ్రామనాయకులు,తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించండి

బీఎస్పీ బహుజన్ సమాజ్ పార్టీ మక్తల్ నియోజకవర్గం అధ్యక్షులు గువ్వల తిరుపతి

మక్తల్ ఏప్రిల్ 27 వాయిస్ టుడే ప్రతినిధి: ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు మౌలిక వసతులు కల్పించాలని బీఎస్పీ పార్టీ మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు గువ్వల తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులు విస్తృతంగా జరుగుతున్న సందర్భంగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశాల్లో కూలీలకు మంచినీటి సౌకర్యం, నీడ సౌకర్యం కల్పించడంతోపాటు ఓఆర్ఎస్ పాకెట్లు పంపిణీ చేయాలన్నారు. కూలీల పనుల సమయాన్ని 7 గంటల నుంచి 11 గంటల వరకు కొనసాగించాలని ఎక్కువ సమయం వరకు చేయించడం వల్ల ఎండ దెబ్బ కొట్టి కూలీలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దూరప్రాంతాలకు వెళ్లే కూలీలకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాల్లో క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పర్యవేక్షణ కొరవడిందన్నారు. ప్రభుత్వం ఉపాధి కూలీలకు పనికి ముందు, పని అయిపోయిన తర్వాత రెండు సార్లు ఫోటో అప్ లోడ్ చేసే పద్ధతిని వెనక్కి తీసుకోవాలని. వర్షాలు లేక వ్యవసాయేతర భూములు గట్టిగా మారాయని అట్టి ప్రదేశాల్లో కొలతలు పెట్టి కూలీలతో పనులు చేయించడం వల్ల భూమి గట్టిగా ఉండడంతో కొలతల ప్రకారం పనులు చేయక సరైన వేతనం పడక కూలీలు శ్రమదోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొలతలు లేకుండా పని కల్పించి కూలీలను ఆర్థికంగా అదుకోవాలని డిమాండ్ చేశారు.

ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి మాలల ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 27 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కుంబాల రాజేష్ ,మాలల జేఏసి చైర్మన్ గడమండ్ల చెన్నయ్య ,మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో మా మాలందరి మద్దతు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ఉంటుందని తెలిపారు. మాలల అభివృద్ధికి పాటుపడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేసి మాలల ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాలల జేఏసీ జాతీయ కార్యదర్శి ధమ్మ నారాయణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్ట మధుకర్,స్టేట్ అధికార ప్రతినిధి భూపెల్లి మల్లయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలెం చిన్నయ్య మంచిర్యాల కార్యదర్శి పైడిమల్ల చంద్ర శేఖర్,జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల గోపి,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దాసరి ప్రతాప్, పట్టణ కార్యదర్శి సోగాల రవి కుమార్,పట్టణ గౌరవ అధ్యక్షులు సుంకిత సమ్మయ్య, నంది కొమురయ్య,పట్టణ గౌరవ సలహాదారులు సుగాసి కృష్ణ,ఓరం రాజ నర్సు, పట్టణ ఉపాధ్యక్షులు బట్టల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ద్విచక్ర దారుడు మృతి

కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 27 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇంటర్నేషనల్ హోటల్ సమీపంలో ఉదయం 1350 నిమిషాలకు నిమిషాలకు కామారెడ్డి విద్యానగర్ కాలనీకి చెందిన వల్లేపు రమణయ్య, వయసు 52 సంవత్సరాలు అనే వ్యక్తి తన యొక్క ఎలక్ట్రికల్ స్కూటీపై ఇంటర్నేషనల్ హోటల్ వద్ద రోడ్డు దాటుతుండగా నిజామాబాద్ నుంచి కామారెడ్డి వైపు వస్తున్న కామారెడ్డి డిపోకు చెందిన అద్దె ఆర్టిసి బస్సు డ్రైవరు, స్కూటీపై వెళ్తున్న రమణయ్యకు ఢీకొనడంతో అతనికి తీవ్ర రక్త గాయాలు అవగా, ట్రీట్మెంట్ నిమిత్తమై కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు మెరుగైన వైద్యం కొరకై హైదరాబాద్కు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మరణించినాడని కామారెడ్డి సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.. ప్రమాద విషయంలో రమణయ్య కొడుకు పవన్ ఇచ్చిన దరఖాస్తు మీద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమన్నారు. ప్రైవేటు ఆర్టీసీ బస్సు నడిపే డ్రైవరు స్కూటీ తో పాటుగా అక్కడే రోడ్డు పక్కన ఆగి ఉన్న ఫారెస్ట్ శాఖ ఆఫీసర్స్ సంబంధించిన జీపుకు కూడా ఢీ కొట్టినట్టు తెలిపారు.

రఘురాం రెడ్డి భారీ విజయానికి కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలి

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్27) ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అన్నారు విద్యానగర్లో తన క్యాంప్ హౌస్ లో ఏర్పడిన సభలో మాట్లాడుతూ శనివారం నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటామని..లోక్ సభ ఎన్నికల్లో రఘు రాం రెడ్డిని ఇంతకు నాలుగు రెట్ల మెజారిటీతో పట్టం కట్టాలని, నేటి మా పదవులు ప్రజల చలువ అని అన్నారు. అధికార మధం, అహంకారం తో విర్రవీగిన బీఆర్ఎస్ పాలకులకు ఓటర్లు చెంప చెల్లుమనిపించారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ ఇదే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కోసమైనా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ ను గెలిపించుకోవాలని కోరారు. మతోన్మాద బీ జే పీ సర్కారు ను గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు. ఈ సభలో సిపిఐ సిపిఎం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు రాష్ట్ర సీనియర్ సిపిఎం నాయకులు కాసాని ఐలయ్య జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాష కాంగ్రెస్ నాయకులు దేవి ప్రసన్న తదితరులు ఈ సభలో పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ప్రచార సభను విజయవంతం చేయండి

ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు

కోదాడ/నడిగూడెం: ఏప్రిల్ 27(వాయిస్ టుడే) ఆదివారం సాయంత్రం చేయాలని ఇట్టి మీటింగు కు మాజీ మంత్రివర్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి , పార్లమెంటరీ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి , మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ , బిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగులు లింగయ్య యాదవ్ విచ్చేయుచున్నారు కావున ఇట్టి ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ మండల శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

సూర్యాపేట ,ఏప్రిల్ 27(వాయిస్ టుడేపతి నిధి.) శనివారం సాయంత్రం నల్లగొండ పార్లమెంట్ సంబంధించిన సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్ భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు జిల్లా సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ హెగ్డే తో కలిసి పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, ఫైర్ అలారమ్స్ భద్రత ఏర్పాట్లను పరిశీలించారు .ఈసీఐ నిబంధన ప్రకారం ఈవీఎం స్ట్రాంగ్ రూములను పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డిఓ మధుసూదన్, తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, డిఎం మార్కెటింగ్ శర్మ, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.ద

మే డే ను జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట,ఏప్రిల్ 27(వాయిస్ టుడే ప్రతినిధి.): ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం కృష్ణా టాకీస్ ఏరియాలోని సీతారామపురంలో నిర్వహించిన సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. 1886 లో అమెరికాలోని చికాగో నగరంలో 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కావాలని కార్మికులు సమ్మె చేస్తే యాజమాన్యం, పోలీసులు జరిపినదాడిలో తమ రక్తాన్ని చిందించిపోరాడి కార్మికులు తమ హక్కులను సాధించుకున్నారనిఅన్నారు. అప్పటినుండి నేటి వరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులు మే ఒకటవ తేదీన మే డే ఉత్సవాలను జరుపుకుంటున్నారని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వర్గంపై అనేక భారాలు మోపుతూ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తుందని అన్నారు. కార్మికులకు పని గంటలు పెంచి సంగం పెట్టుకునే హక్కును కాల రాస్తుందని అన్నారు. విపరీతంగా ధరలు పెంచి పేదలపై అనేక భారాలు మోపిందని విమర్శించారు. రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల మనుగడకి నష్టం కలిగించే చర్యలకు బిజెపి ప్రభుత్వం పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకపోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని రోజురోజుకు బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కార్మిక,ప్రజా రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో లౌకిక,ప్రజాస్వామ్యక పార్టీలను గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని 16 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకిమద్దతు ఇస్తున్నామన్నారు. భువనగిరి పార్లమెంటు స్థానంలో మాత్రంసిపిఎం పార్టీ స్నేహపూర్వక పోటీ చేస్తుందన్నారు .సిపిఎం పట్టణ కమిటీ సభ్యులుషేక్ సైదులు అధ్యక్షతన జరిగినఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, దండ వెంకట్ రెడ్డి, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, పట్టణ కమిటీ సభ్యులుమామిడి పుల్లయ్య, అర్వపల్లి లింగయ్య, మామిడి సుందరయ్య, గండమల్ల భాగ్యమ్మ, పిట్టల రాణి, శశిరేఖతదితరులు పాల్గొన్నారు.